ఎంపీపీ రేణుక-తిరుపతిరెడ్డి, జడ్పీటీసీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

సమాజ సేవలో ముందుకు సాగాలి

- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

వీణవంక, జూలై 3 : ఐదు సంవత్సరాలు ప్రజల కోసం పనిచేసిన ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, ఎంపీటీసీలు రానున్న రోజుల్లో సమాజ సేవలో ముందుకు సాగాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశం, ఎంపీటీసీల వీడ్కోలు, సన్మాన కార్యక్రమానికి అతిథిగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు నివేదికను చదివి వినిపించారు. ఎంపీటీసీలు వారి అనుభవాలను సమావేశంలో పంచుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, మండలంలో ఇప్పటివరకు ఎన్ని కల్యాణలక్ష్మి చెక్కులు పెండింగ్‌లో ఉన్నాయో, గ్యాస్ సబ్సిడీ, గృహజ్యోతి, రైతులకు విత్తనాలు ఎంతవరకు అందుబాటులో ఉన్నాయో వివరాలు ఇవ్వాలని అధికారులను కోరారు. పదవులు శాశ్వతం కాదని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతి రెడ్డి, జడ్పీటీసీ మాడ వనమాల-సాదవరెడ్డి, వైస్ ఎంపీపీ లత-శ్రీనివాస్, ఎంపీటీసీలను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆయా శాఖల అధికారులు ఎంపీపీ, ఎంపీటీసీలకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, తహసీల్దార్ లక్ష్మణ్, సింగిల్‌విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో ప్రభాకర్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా నాయొక్క క్లయింట్ అయిన శ్రీమతి ముత్యాల అనిత, భర్త: శ్రీపాల్‌రెడ్డి, వయస్సు: 43 సం||లు, నివాసం: వావిలాలపల్లి, కరీంనగర్ గారు ఈ క్రింది షెడ్యూల్‌లో చూపబడిన ఆస్తిని శ్రీమతి మేకల స్వరూపరాణి, భర్త: సుధాకర్, నివాసం: ఆరెపల్లి, కరీంనగర్ గారి నుండి కొనుగోలు చేయుటకు ఒప్పందం కుదుర్చుకొని కొంత సొమ్ము అడ్వాన్సుగా ఇచ్చినారు.

షెడ్యూల్ ఆస్తి వివరములు

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని బృందావని కాలనీ యందు ఏకఖండంగా గల సర్వే నం. 350/బి & 350/సి నందలి ప్లాటు నం. 192 (భాగం) యొక్క విస్తీర్ణం 140 చ.గజములు మరియు ప్లాటు నం. 193 యొక్క విస్తీర్ణం 252 చ.గజములు మొత్తం విస్తీర్ణం 392 చ.గజముల ఖాళీ స్థలములో నిర్మించిన ఆర్.సి.సి. బిల్డింగ్ ఇ.నం. 2-122/3/2/బి, ఈ క్రింది హద్దులు కలిగియున్నది.

తూర్పు : 30 ఫీట్ల వెడల్పు గల రోడ్
పడమర : ప్లాటు నం. 187 మరియు 186
ఉత్తరం : రైల్వే ట్రాక్
దక్షిణం : ప్లాటు నం. 194

కావున పైన తెలిపిన వ్యవహారమునకు సంబంధించి ఎవరికేని ఏవేని అభ్యంతరములున్నచో నేటి నుండి ఏడు (7) రోజులలోగా ఈ క్రింది అడ్రస్‌లో తగు ఆధారములతో సంప్రదించగలరు. లేనియెడల ఎవరికి ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ మిగితా పైకం చెల్లించి సదరు 392 చ.గజాల విస్తీర్ణంలో గల ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించుకొనగలరు. గడువు పిదప వచ్చు ఆక్షేపణలు చెల్లనేరవు.

ఇట్లు: సం/- ఏ. మనోహర్ రెడ్డి, న్యాయవాది
ఇ.నం. 3-1-722, వావిలాలపల్లి, కరీంనగర్. సెల్: 82473 23138

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

CHANGE OF NAME
★ KOODALA GEETHA SREE (New Name) W/o. RAM PRASAD RAO KOODALI previously called as BONAGIRI GEETHA (Old Name) D/o. BONAGIRI RAVINDAR R/o. H.No. 3-7-635/2, Vavilalapally, Karimnagar.
NTK-000

CHANGE OF NAME
★ RAM PRASAD RAO KOODALI (New Name) S/o. NARAYANA RAO previously called as KOODALI RAM PRASAD (Old Name) R/o. H.No. 3-7-635/2, Vavilalapally, Karimnagar.
NTK-000

CHANGE OF NAME
★ PACHUNURI HARIKA (New Name) W/o. PACHUNURI RAJENDER previously called as L SRILATHA (Old Name) D/o. RAYAMALLU R/o. H.No. 10-1-752, Bhagyanagar, Karimnagar.
NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

గంగుల పరామర్శ

కార్పొరేషన్, జూలై 3 : వెల్గటూర్ మండలంలోని పైడిపల్లిలో ఇటీవల గంగుల సత్తయ్య మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులు గంగుల నగేశ్, నరేశ్‌ను బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పరిహారం కోసం ఇబ్బంది పెడుతున్నారు

గంగాధర, జూలై 3: అదనపు టీఎంసీలో భాగంగా పైపులైన్ కోల్పోయిన తనకు పరిహారం ఇవ్వకుండా ఏడాది నుంచి అధికారులు ఇబ్బందిపెడుతున్నారని బుధవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు రంగరావుపల్లికి చెందిన బైకాని మహిపాల్ తెలిపారు. మండలంలోని ఉప్పరమల్యాల పరిధిలో పైపులైన్ నష్టపోయాయని తెలిపారు. పరిహారం ఇప్పిస్తానని ఆర్డీవో ఆఫీసులోని సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన సాకేత‌రెడ్డి రూ.3 లక్షలు లంచం తీసుకున్నట్లు ఆరోపించాడు. ఆయనపై శాఖాపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరాడు.

సీజనల్ వ్యాధులపై చర్యలు తీసుకోవాలి

కార్పొరేషన్, జూలై 3 : నగరంలో ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, నగరపాలక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం నగరంలోని డంపింగ్ యార్డ్‌ను అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు.

స్వీట్లు పంచి.. బ్యాగులు అందజేసి

చొప్పదండి, జూలై 3 : జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గ కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు టపాసులు కాల్చి, స్వీట్లను పంచిపెట్టారు. ఇక్కడ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గంగారెడ్డి, సంపత్, కౌన్సిలర్లు మహేశ్, నాయకులు రామకృష్ణ, మల్లేశం, నరేశ్, కోఆప్షన్ సభ్యులు అజ్జు, నాయకులు అజయ్ కుమార్, మణి శంకర్ రెడ్డి, నరేశ్ రావణ్, మహేశ్, నితీశ్, శ్రీధర్, అనిల్, చింటూ, తదితరులున్నారు. అలాగే, గుమ్లాపూర్ పాఠశాల విద్యార్థులకు బీసవేని రాజశేఖర్ గౌడ్ స్కూల్ బ్యాగులను అందజేశారు. ఆర్నకొండలో పాఠశాల విద్యార్థులకు దగడ్ శేఖర్, చోటు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఇక్కడ సత్యం, మోహన్ యాదవ్, అజయ్, మండల శ్రీనివాస్, గంగరాజు, సందీప్, రాయమల్లు, ప్రవీణ్, రాజమౌళి, కుమార్, ఉపాధ్యాయులున్నారు.

హోటల్ యజమానిపై కేసు

రాంనగర్ జూలై 3 :తేది : కరీంనగర్ టౌన్‌లో ఆపరేషన్ ముస్కాన్ టీం అశోక్ నగర్ ఏరియాలో దుకాణాలు, హోటళ్లలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. రాజస్థాన్ జైరామ్ దేవ్ బాబా హోటల్లో 14 సంవత్సరాలలోపు బాలుడు పనిచేస్తుండగా రెస్క్యూ చేసి బాలల సంక్షేమ సమితి ముందు హాజరు పరిచారు. వారి ఆదేశాల మేరకు షెల్టర్ హోమ్‌లో పెట్టారు. అనంతరం మూడవ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఆపరేషన్ ముస్కాన్-టీం తెలిపారు. కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ చెంద్రదర్ రెడ్డి, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్, ఆపరేషన్ ముస్కాన్ ఇన్‌చార్జి ఎస్ఐ అన్వార్, సాగర్, కవిత, రజిత తదితరులు పాల్గొన్నారు.

మొరాయించిన బస్సు.. ప్రయాణికుల ఇక్కట్లు

తెలంగాణచౌక్, జూలై 3: జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో హుస్నాబాద్‌కు వెళ్లాల్సిన పల్లెవెలుగు బస్సు మొరాయించడంతో ప్రయాణికుల ఇక్కట్లు పడ్డారు. గురువారం ఉదయం పది గంటలకు హుస్నాబాద్ ప్లాట్‌ఫాంలో బయలుదేరడానికి సిద్ధంగా ఉన్న పల్లెవెలుగులో ఉద్యోగులు, ప్రయాణికులు ఎక్కి టిక్కెట్ తీసుకున్నారు. బయలుదేరే సమయానికి బస్సు స్టార్ట్ కాకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. అర గంట తర్వాత ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేసిన మరో బస్సులో ప్రయాణికులు వెళ్లారు. కాగా రవాణా శాఖ మంత్రి ప్రాతినిథ్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గం డిపో బస్సులు కండీషన్‌లో ఉండకపోతే ఎలా అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.

మంచి పనులతోనే గుర్తింపు

- ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్‌రూరల్, జూలై 3: పదవిలో చేసిన మంచి పనులే మనకు గుర్తింపునిస్తాయని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. బుధవారం కరీంనగర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య ఆధ్యక్షతన జరిగింది. సమావేశంలో పలువురు సభ్యులు ప్రజా సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. అనంతరం ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానించారు. ఈ సందర్భంగా అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ, పదవులు శాశ్వతం కాదని, ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటేనే భవిష్యత్‌లో ప్రజాప్రతినిధులుగా నిలుస్తామని తెలిపారు. పదవీ విరమణ చేస్తున్న ఎంపీపీ సౌమ్యుడుగా మీ అందరి సహకారంతో ఐదేళ్ల అందరిని కలుపుకుని పనిచేశాడని, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్యకు, జడ్పీటీసీ పురుమల్ల లలితకు, ఎంపీటీసీలు బాధ్యతతో పనిచేసిన వారందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీడీవో సంజీవరావు, ఎంపీవో జగన్‌మోహన్ రెడ్డి, ఎంపీటీసీలు వెంగళదాసు శ్రీనివాస్, ర్యాకం లక్ష్మి, బదర్నీసా, సాయిల వినయ్‌సాగర్, బుర్ర తిరుపతి గౌడ్, దామరపల్లి పుష్ప, అంకమల్ల శ్రీనివాస్, చల్ల రామక్క, గోలి రాజ్యలక్ష్మి, ఎల్కపల్లి స్వరూపను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సింగిల్ విండో చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచులు జక్కం నర్సయ్య, దబ్బెట రమణారెడ్డి, భూమయ్య, నాయకులు మాసగోని రమేశ్, లింగారెడ్డి, ర్యాకం మోహన్, గౌలి సంతోష్, సుంకిశాల సంపత్‌రావు, బుచ్చాల కొమురయ్య, రమేశ్ గౌడ్, హన్మంత్‌రెడ్డి, నారాయణ, రవితేజ, ఏపీవో శోభ, డాక్టర్ మనోహర్, వ్యవసాయాధికారి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ మండల పరిషత్‌లో ఎంపీటీసీ, ఎంపీపీని సన్మానిస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేయాలి

కొత్తపల్లి, జూలై 3 : పదవి ఉన్నా, లేకున్నా ప్రజా ప్రతినిధులు ప్రజలకు నిరంతరం సేవ చేయాలని, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం కొత్తపల్లి మండలాధ్యక్షులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యుల ఆత్మీయ సత్కార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సభ్యులను సత్కరించి, మాట్లాడారు. మండలంలోని గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం వల్లే భూముల ధరలు పెరిగి రైతులు ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ పాలనలో మండుటెండల్లో చెరువులు మత్తడులు దుంకితే నేడు కానీ నేడు మళ్లీ తెలంగాణకు ముందు పరిస్థితులు ఎదురవడం బాధగా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించారు. ఇక్కడ ఎంపీడీవో ప్రభు, ఎంపీపీ దంపతులు పిల్లి శ్రీలత మహేశ్, జడ్పీటీసీ కరుణ, జడ్పీ కోఆప్షన్ సాబీర్, వైస్ ఎంపీపీ తిరుపతినాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, ఎంపీటీసీలు రమేశ్, కమల మనోహర్ పాల్గొన్నారు.

ఎంపీపీ దంపతులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

సార్లూ..మా గోడు కూడా వినండి

- నిజనిర్ధారణ కమిటీ ఎదుట లీజుదారుల ఆవేదన

డీసీఎమ్మెఎస్ కాంప్లెక్స్ లీజుదారులతో మాట్లాడుతున్న నిజనిర్ధారణ కమిటీ అధికారులు

హుజూరాబాద్, జూలై 3: 'సార్లూ..సమస్య అనిల్ ఒక్కడిదే కాదు..మా గోడు కూడా వినండి' అంటూ నిజనిర్ధారణ కమిటీ ఎదుట డీసీఎమ్మెఎస్ షటర్ల లీజుదారులు తమ ఆవేదన వెళ్లగక్కారు. తమకు బతకడానికి షటర్లు ఇవ్వలేదని, నిబంధల ప్రకారం నిర్వహించిన బహిరంగ వేలంలో దక్కించుకున్నామని స్పష్టం చేశారు. కానీ అధికారులు, పాలకవర్గ సభ్యులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. హుజూరాబాద్ డీసీఎమ్మెస్ కాంప్లెక్స్‌లో షటర్ల లీజు వ్యవహారంపై మే 24న 'అంతా మా ఇష్టం' శీర్షికన 'నమస్తేతెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి కలెక్టర్ పమేలా సత్పతి స్పందించారు. పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని డీసీవో రామానుజాచార్యులను ఆదేశించారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ మంజుల, ఆడిటర్లు శ్రీనివాస్, సుధ బుధవారం డీసీఎమ్మెస్ కాంప్లెక్స్‌లో విచారణ చేపట్టారు. బాధితుడు మురికి అనిల్‌కుమార్‌తో పాటు సుమారు 50మంది లీజుదారులు హాజరయ్యారు. అధికారుల ఎదుట గోడు వెళ్లబోసుకున్నారు. షటర్ల లీజు వ్యవహారం మొత్తం అప్పటి మేనేజర్, ప్రస్తుత బిజినెస్ మేనేజర్ వెంకటేశ్వర్‌రావుకు తెలుసన్నారు. కానీ ఆయన బతుకు దెరువు కోసమే షటర్లను లీజుకు ఇచ్చామని ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. పేద రైతులమైన తాము భూములను అమ్ముకొని షటర్లను లీజుకు తీసుకున్నామని చెప్పారు. ఒకవేళ బతకడానికే ఇస్తే.. ఒక్కరికే ఒకటికంటే ఎక్కువ షట్టర్లు ఎందుకు ఇచ్చారు? అని ప్రశ్నించారు. ఒకే బ్లాకులో ఒకేరకం కొలతలు ఉన్న షటర్ల అద్దె విషయంలో భారీగా తేడాలేందుకున్నాయన్నారు. రూల్స్‌కు విరుద్ధంగా అద్దెను పెంచుతున్నారని వాపోయారు. ఇదేంటని అధికారులను అడిగితే దిక్కున్నచోట చెప్పుకోవాలని బెదిరిస్తున్నారని ఆవేదన చెందారు. అయితే అనిల్ విషయంలో మాత్రమే విచారణ చేయాలని వచ్చామని, ఇంత పెద్ద సమస్య ఉన్నదనే సంగతి మాకు తెలియదని విచారణకు వచ్చిన అధికారులు లీజుదారులతో చెప్పారు. అందరి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీఇచ్చారు.

డీసీవోకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు..

షటర్ల వేలంపై నిజనిర్ధారణ కోసం వచ్చిన అధికారులు తమకు పూర్తి వివరాలు తెలియవని చెప్పారు. దీంతో లీజుదారులు కాంప్లెక్సు నిర్మించినప్పుడు ఉన్న నిబంధనలు ఏంటి.. ఇప్పుడు ఎందుకు అతిక్రమిస్తున్నారో తదితర వివరాలతో లిఖిత పూర్వకంగా డీసీవోకు ఫిర్యాదు చేసేందుకు లీజుదారులు రెడీ అవుతున్నారు. కాగా, తాను తాను నెలనెలా అద్దె చెల్లిస్తున్నా నిబంధనలకు విరుద్ధంగా తనపై కక్షగట్టి తన షటర్‌ను మణప్పురం గోల్డ్‌లోను వాళ్ల పేరుమీద అన్యాయంగా లీజుచేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. మీరే తనకు న్యాయం చేయాలని అధికారులను అనిల్ వేడుకున్నాడు

అభివృద్ధిలో భాగస్వాములుకావాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి : ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న మంత్రి పొన్నం

చిగురుమామిడి, జూన్ 3: పార్టీలకతీతంగా ప్రతిఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములుకావాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. మండల పరిషత్ ఆఫీసు ఆవరణలో జాతీయ జెండా గద్దెను బుధవారం ఆవిష్కరించారు. పదవీకాలం పూర్తిచేసుకున్న ఎంపీపీ, ఎంపీటీసీల ఆత్మీయ సన్మానికి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలోనే మహిళలకు న్యాయం జరిగిందని చెప్పారు. అనంతరం మంత్రి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యంపై ఇందుర్తి ఎంపీటీసీ అందె స్వప్న ఫిర్యాదు చేయగా, చర్యలు తీసుకోవాలని ఆర్డీవో మహేశ్‌ను ఆదేశించారు. తదనంతరం ఎంపీపీ కొత్త వినీత, వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, ఎంపీటీసీలను పొన్నం ఘనంగా సత్కరించారు. ఇక్కడ ఎంపీడీవో మధుసూదన్, తహసీల్దార్ నరేందర్, పీఆర్‌డీఈ రవి ప్రసాద్, రంజిత్ కుమార్, శ్రీధర్, శ్రీనివాస్‌రెడ్డి, వినయ్ సాయి, విండో చైర్మన్ వెంకటరమణారెడ్డి ఉన్నారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

సైదాపూర్, జూన్ 3 : రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ, ఎంపీటీసీలకు ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడంలో వీడ్కోలు అనేది ఉండదన్నారు. ప్రజా జీవితంలో పదవులు వస్తుంటాయి పోతుంటాయే తప్ప ప్రజలకు సేవ చేసేందుకు పదవి అవసరం లేదన్నారు. అనంతరం ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ, కోఆప్షన్ సభ్యులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి, జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మండలాధ్యక్షులు సోమారపు రాజయ్య, దొంత సుధాకర్, కందుల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, నాయకులు, అధికారులున్నారు.

ఉద్యోగులకు ఎల్లప్పుడూ గుర్తింపు

ఎంపీడీవోను సన్మానిస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీవో, కార్యదర్శులు

మానకొండూర్, జూలై 3 : విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులకు సమాజంలో ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని ఎంపీపీ ముద్దసాని సులోచన అన్నారు. మానకొండూర్ ఎంపీడీవోగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన నర్సయ్యకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సన్మానసభ ఏర్పాటు చేశారు. ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దివ్యదర్శన్ రావు, యూనిసెఫ్ జిల్లా కోఆర్డినేటర్ కిషన్‌స్వామి, ఇన్‌చార్జి ఎంపీడీవో రాజేశ్వర్ రావు, ఎంపీటీసీలు, అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

అందరి సహకారం మరువలేనిది

ఎంపీపీ కేతిరెడ్డి వనితాదేవేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు

తిమ్మాపూర్, జూలై3: ఐదేళ్లపాటు ప్రతి ఒక్కరి సహకారంతోనే మండలం అభివృద్ధి చెందిందని, జాతీయస్థాయి అవార్డు పొందగలిగామని ఎంపీపీ కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి ఉద్ఘాటించారు. మండల పరిషత్ చివరి సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. అంతకుముందు ఎంపీటీసీలు, అధికారులు మాట్లాడారు. ఎంపీపీ కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి ఎంపీటీసీను సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. ఎంపీపీని ఎంపీటీసీలు సత్కరించారు. ఇక్కడ స్పెషల్‌ఆఫీసర్ జయశంకర్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీవో కిరణ్‌కుమార్, వైస్‌ఎంపీపీ వీరారెడ్డి, అధికారులున్నారు.

ఎంపీపీ, ఎంపీటీసీలకు సన్మానం

మానకొండూర్, జూలై 3 : ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్న ఎంపీపీ, ఎంపీటీసీలను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముద్దసాని సులోచన, ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులను శాలువాలతో సన్మానించారు. బుధవారం ఇన్‌చార్జి ఎంపీడీవో రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఇక్కడ ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దివ్యదర్శన్‌రావు, యూనిసెఫ్ జిల్లా కోఆర్డినేటర్ కిషన్‌స్వామి, రిటైర్డ్ ఎంపీడీవో నర్సయ్య, సిబ్బంది, కార్యదర్శులున్నారు.

ప్రజలకు రుణపడి ఉంటాం

జమ్మికుంట, జూలై 3 : ఐదేళ్లుగా ప్రజా సేవ చేసేందుకు అవకాశం కల్పించిన ప్రజలకు రుణపడి ఉంటామని ఎంపీపీ దొడ్డె మమత పేర్కొన్నారు. బుధవారం జమ్మికుంట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీడీవో భీమేశ్ ఆధ్వర్యంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై సభ్యులు చర్చించారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై సభ్యులందరినీ ఘనంగా సన్మానించారు. ఇక్కడ తహసీల్దార్ విజయ, ఎంపీవో సతీశ్‌రావు, పలు శాఖల అధికారులున్నారు.

సమాజసేవలో ప్రజాప్రతినిధులు కీలకం

గంగాధర, జూలై 3: సమాజ సేవలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని జడ్పీటీసీ పుల్కం అనురాధనర్సయ్య అన్నారు. బుధవారం గంగాధర మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీటీసీలకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. జడ్పీటీసీ ఎంపీటీసీలను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఇక్కడ ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో రెయిన్‌బో ఉత్సవాలు

రెయిన్‌బో కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

కమాన్‌చౌరస్తా, జూలై 3 : వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్‌లో ఏర్పాటు చేసిన అల్ఫోర్స్ రెయిన్‌బో ఉత్సవాలు అట్టహాసంగా సాగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక దశలో విద్య చాలా ముఖ్యమని, నిర్మాణాత్మకమైనదని చెప్పారు. ఇందులో భాగంగానే విద్యార్థులకు సృజనాత్మకంగా విద్యనందించడానికి పాఠశాలలో వివిధ పద్ధతులల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్స్ అసోసియేషన్ కార్యవర్గం

లక్ష్మీనారాయణ, అధ్యక్షులు

విద్యానగర్, జూలై 3: కరీంనగర్ పట్టణ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని బుధవారం నగరంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా పెద్ది లక్ష్మీనారాయణ గంగిశెట్టి రమేశ్ కోశాధికారిగా ఓమ రవీందర్ చీఫ్ అడ్వైజర్‌గా గౌరిశెట్టి మునీందర్, ఉపాధ్యక్షులుగా ఆవునూరి వరప్రసాద్, ఆవునూరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా దొమ్మాటి రాజేందర్, శివనాధుని రవి, కాసన గట్టు సుధీర్ సభ్యులుగా శ్రీనివాస్, గాదే కృష్ణమూర్తి, కోటగిరి కిషన్, గంగిరెడ్డి దామోదర్ రెడ్డి, బండ సతీశ్‌రెడ్డి, మోతె రంగారెడ్డి, గంప ప్రశాంత్, కార్తీక్, రవీందర్ రాంప్రసాద్ ఎన్నికైనట్లు పేర్కొన్నారు. ఈ కమిటీ మూడు సంవత్సరాలపాటు ఉంటుందని తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహనే ముఖ్యం

- కొత్తపల్లి ఎస్ఐ సాంబమూర్తి

అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సాంబమూర్తి

కమాన్‌చౌరస్తా, జూలై 3 : రేకుర్తి సాన్వి జూనియర్ కళాశాల డిఫెన్స్ అకాడమీలో కళాశాల విద్యార్థులకు కొత్తపల్లి పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ సాంబమూర్తి మాట్లాడుతూ, విద్యార్థులు యువత సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో సాన్వి కళాశాల కరస్పాండెంట్ ఎర్రంశెట్టి మునీందర్, ప్రిన్సిపాల్ సిరిపురం ప్రసాద్, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది, సాన్వి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'స్మార్ట్‌సిటీ' ఫండ్స్ పక్కదారిపై విచారణ చేపట్టాలి

- వన్‌టౌన్ సీఐకి బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేస్తున్న మాజీ మేయర్ రవీందర్‌సింగ్, బీఆర్ఎస్ నాయకులు

రాంనగర్: కరీంనగర్ నగరపాలక సంస్థలో స్మార్ట్‌సిటీ కింద వచ్చిన నిధులను పక్కదారి పట్టించి దుర్వినియోగం చేసిన అధికారులు, ఇతరులపై చర్యలు చేపట్టాలని, విచారణ చేపట్టి కేసులు నమోదు చేయాలని మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, బీఆర్ఎస్ నాయకులు బుధవారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రవీందర్‌సింగ్ స్మార్ట్ సిటీ నిధులను కరీం'నగర' అభివృద్ధికి మాత్రమే వినియోగించాలన్నారు. ఆ నిధులు ఇతర ప్రాంతాలకు మళ్లించే అవకాశం లేదని, ఈ క్రమంలో పనుల వివరాలు, ప్రతి పనికి ఖర్చు చేసిన మొత్తాన్ని చూపుతూ ప్రభుత్వానికి జవాబుదారీగా ఉండాలన్నారు. అయితే కొందరు నిధులు పక్కదారి పట్టించారని ఆరోపించారు. నిధులను దుర్వినియోగం చేయడం అనేది చట్టంలోని నిబంధనల ప్రకారం శిక్షార్హమైయిందని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోకి, స్మార్ట్‌సిటీ పరిధిలోకిరాని బొమ్మకల్ జంక్షన్ అభివృద్ధి పనుల కోసం 2022 ఆగస్టు 8న టెండర్లు పిలిచారని, నిధులను ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ, అధికారులు పక్కదారి పట్టించారని ఆరోపించారు. బొమ్మకల్ జంక్షన్, తెలంగాణ తల్లి విగ్రహం చౌరస్తా పనులు వేగవంతం చేయాలని, 2024 జనవరి 2న నోటీసులు ఇచ్చారన్నారు. ఈ టెండర్లను సద్వినియోగం చేసుకుని కాంట్రాక్టరు దాదాపు 25శాతం పనులు పూర్తిచేసి నిధులు పక్కదారి పట్టించారని ఆరోపించారు. దీనికి బాధ్యులైన కరీంనగర్ స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, కమిషనర్, సూపరింటెండెంట్ ఇంజినీర్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ తదితరులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు హరిప్రసాద్, పెండ్యాల మహేశ్ ఉన్నారు.

రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

సైదాపూర్/కరీంనగర్ రూరల్/చిగురుమామిడి/శంకరపట్నం, జూలై 3 : సైదాపూర్ మండల కేంద్రంలోని వెన్కేపల్లి-సైదాపూర్ సింగిల్ విండో కార్యాలయంలో, కరీంనగర్ మండలంలోని దుర్శేడ్ సింగిల్ విండో కార్యాలయంలో, చిగురుమామిడి మండల కేంద్రంలోని రైతువేదికలో, శంకరపట్నం మండలంలోని తాడికల్ రైతు వేదికలో రైతు భరోసాపై రైతులతో అభిప్రాయ సేకరణ కార్యక్రలను నిర్వహించారు. 10 ఎకరాల్లోపు సాగుభూమికి రైతుభరోసా ఇవ్వాలని, కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని, దొడ్డువడ్లకు బోనస్ ఇవ్వాలని పలువురు రైతులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. సమావేశాల్లో అధికారులు పాల్గొన్నారు.

దొంగ పట్టివేత

తెలంగాణచౌక్, జూలై 3: జిల్లా కేంద్ర బస్టాండ్‌లో హైదరాబాద్, నిజామాబాద్, హన్మకొండ ప్లాట్ ఫారంలో గురువారం దొంగతనాలకు పాల్పడుతున్న చిలుక రాజును పట్టుకున్నట్లు ఆర్టీసీ సెక్యూరిటీ ఏఎస్ఐ లక్ష్మి, ఏటీఎం రజనీకృష్ణ తెలిపారు. హైదరాబాద్ వెళ్తున్న ప్రయాణికుడి జేబులో దొంగతనానికి పాల్పడుతుండగా ప్రయాణికుడు అడ్డుకున్నాడు. ఈక్రమంలో పారిపోతున్న దొంగను పట్టుకొని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించినట్లు వారు తెలిపారు. ఇక్కడ కానిస్టేబుల్ బీవీ రమణ, విజిలెన్స్ సెక్యూరిటీ ప్రదీప్, మానస ఉన్నారు.

ఏబీవీపీ నగర కార్యదర్శిగా నందు

భామండ్ల నందు

కమాన్‌చౌరస్తా, జూలై 3 : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) కరీంనగర్ నగర శాఖ కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. ఇందులో రెండోసారి నగర కార్యదర్శిగా భామండ్ల నందు ఎన్నికయ్యారు. ఏబీవీపీ జిల్లా ప్రముఖ్, పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచకొండ గిరిబాబు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ అజయ్, జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు, లా ఫోరం రాష్ట్ర కోకన్వీనర్ ప్రమోద్ పాల్గొన్నారు.

ఇసుక డంప్ సీజ్

గన్నేరువరం, జూలై 3: మండల కేంద్ర శివారులోని పలుగురాళ్ల వద్ద అక్రమంగా నిల్వచేసిన 10 ట్రాక్టర్ల ఇసుక డంపును బుధవారం ఆర్ఐ రజిని కుమార్ సిబ్బందితో కలిసి సీజ్ చేశారు. ఇసుకను వేలం వేయనున్నట్లు తెలిపారు.

10 నుంచి ఎంబీఏ పరీక్షలు

కమాన్‌చౌరస్తా, జూలై 3 : శాతవాహన యూనివర్సిటీ పరిధిలో ఎంబీఏ నాలుగో సెమిస్టర్ పరీక్షలు జూలై 10 నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరీక్షలు జూలై 20 వరకు ఉంటాయని ఆయన తెలిపారు. అలాగే, ఎంసీఏ నాలుగో సెమిస్టర్ పరీక్షలు 10 నుంచి 16వ తేదీ వరకు, పీజీ నాలుగో సెమిస్టర్ పరీక్షలు 10 నుంచి విభాగాల వారీగా ఉంటాయని వివరించారు.

రాష్ట్ర క్రీడా పాఠశాలల ఎంపిక పోటీలకు జిల్లా క్రీడాకారులు

కొత్తపల్లి, జూలై 3 : రాష్ట్రంలోని మూడు క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి ప్రవేశాల కోసం ఇటీవల నిర్వహించిన మండల, జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు జిల్లా యువజన, క్రీడాశాఖాధికారి శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎంపికైనవారు ఈనెల8న ఉదయం 10 గంటలలోపు అంబేద్కర్ స్టేడియంలో జనన ధృవీకరణ పత్రం, స్టడీ సర్టిఫికెట్, 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డు, ఐదు ఫొటోలతో రిపోర్ట్‌చేయాలన్నారు.

దేవాదాయశాఖ పరిధిలోకి రామేశ్వరాలయం

కరీంనగర్ కమాన్‌చౌరస్తా, జూలై 3: దేవాదాయ, ధర్మాదాయ శాఖ రాష్ట్ర కమిషన్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కమాన్‌రోడ్డు రామేశ్వరాలయాన్ని దేవాదాయశాఖ పరిధిలోకి తీసుకున్నారు. బుధవారం ఉమ్మడి జిల్లా దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ఏ చంద్రశేఖర్ సారథ్యంలోని బృందం ఆలయాన్ని సందర్శించి, ఆలయ బాధ్యుల కు పూర్తి వివరాలు వెల్లడించారు. గతంలోనూ ఓసారి ఆలయంలో దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చినప్పటికీ, కొన్ని వివాదాల కారణంగా కోర్టు పరిధిలోకి వెళ్లింది. ప్రస్తుతం స్టే ఎత్తివేయడంతో ఈ ఆలయాన్ని తిరిగి దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకున్నారు. ఈవోగా ఉడుతల వెంకన్నను నియమించినట్టు ఏసీ చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఈవోలు కొన్న కాంతారెడ్డి, నాగారపు శ్రీనివాస్ ఉన్నారు.

చదరంగ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

కొత్తపల్లి, జూలై 3 : జిల్లా కేంద్రంలోని అలుగునూర్‌లో ఈనెల 6, 7 తేదీ ల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఓపెన్, అండర్-13 చదరంగం పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర డెమోక్రటిక్ చెస్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ అనూప్‌కుమార్, టోర్నీ బాధ్యులున్నారు.